అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శుక్రవారం 15 సెప్టెంబర్ 2023 పేజీలు : 04

# చిరుధాన్యాలతో తయారైన ఆహారం ఆరోగ్యానికి మంచిది





- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.గౌతమి, హాజరైన డ్వాక్రా సంఘాల మహిళలు

**అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

చిరుధాన్యాలతో తయారైన ఆహారంతో కుటుంబ ఆరోగ్యంతో పాటు సమాజానికి కూడా మంచి ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించవచ్చని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. గురువారం అనంతపురం నగరంలోని అజిత్‌పాలెస్‌లో కాన్ఫిడిరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంట్రప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా ఏపి చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ మరియు మెప్మా, బేకర్స్ మంత్ర వారి సహాయ సహకారాలతో పౌష్టిక్ మిల్లెట్స్ బేకింగ్‌లో 100 మంది పొదుపు సంఘాల మహిళలకు నిర్వహించిన రెండు రోజుల శిక్షణా కార్య క్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు ఈ కార్యక్రమాన్ని చక్కగా ఉపయోగించుకుని హోం బేకర్స్ గా, వ్యాపారవేత్తలుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పిడి విజయలక్ష్మి, సప్తగిరి బల్లా యాజమాన్యం పల్లవి, సిఒడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షులు రాధిక, జాతీయ జాయింట్ సెక్రటరీ అపర్ణ, శిరీష, ఝాన్సీ, ఉషా, పాల్గొన్నారు.

# రాప్తాడు నియోజకవర్గంపై సుదీర్ఘ సమీక్ష

**- జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి**




మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం జడ్పి సమావేశ మందిరంలో జిల్లా సాగు నీటి, వ్యవసాయ సలహా మండలి సమావేశం జిల్లా ఇన్ చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధ్యక్షతన గురు వారం జరిగింది. సాగునీటి అవసరాలపై చర్చిం చారు. కార్యక్రమంలో మంత్రి ఉషాశ్రీ చరణ్‌తోపాటు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి, ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

**రాప్తాడు నియోజకవర్గంపై సుదీర్ఘ సమీక్ష**

అనంతరం రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గంపై జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి వివిధ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కరించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. కక్కలపల్లి కాలనీ, ఇండస్ట్రియల్ ఎస్టేట్, పాపంపేట, రాప్తాడు మండలం చిన్మయనగర్ తదితర ప్రాంతాలకేపిఏబిఆర్ నీటిని ఇవ్వాలని 2005లో రూపొందించిన డిపిఆర్ఓ కనబరిచారు. ఈ ప్రాజెక్టులో భాగంగానే ఆయా కాలనీలకు పిఏబిఆర్ నీటిని ఇవ్వాల్సి ఉంది. గత ప్రభుత్వం చేయలేని పనిని మన ప్రభుత్వం వచ్చిన తర్వాత చేస్తున్నాం అన్నారు. ఇందులోభాగగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రెండు నెలల్లోనే రూరల్ ప్రాంతాలకు పిఏబిఆర్ నీటిని కేటాయిస్తూ జీవో కూడా ఇచ్చారన్నారు. ఇందుకు సంబంధించి ప్రక్రియ పూర్తయి తీరా నీటిని ఇచ్చే సమయంలో అనంతపురం పట్టణానికి నీటి కొరత ఏర్పడుతుందనే కారణం చూపడంతో నాలుగేళ్ల కిందట ఈ ప్రక్రియ ఆగిపోయింది. దీంతో మేజర్ పంచాయితీల్లోని దాదాపు లక్ష మంది జనాభా నిరాశ చెందారు. అనంత పురం నగరం అభివృద్ధి అంటే వారు ప్రాంతాల కాలనీల ఏర్పటుతోనే చెందుతుంది. పిఏబిఆర్ డ్యాం నుంచి నేరుగా రూరల్ ప్రాంతానికి పైపులైను తీసుకొచ్చే పనులకు టెండర్లు జరుగుతున్నాయి. ఈ ప్రక్రియ పూర్తవగానే పైపులైను పనులు ప్రారంభమవుతాయి. అప్పటిదాకా తాగునీటి ఇబ్బందులు కలగకుండా నగరానికి వస్తున్న పిఏబిఆర్ నీటిని రూరల్ ప్రాంతాలకు ఇచ్చేలా చూడాలి. చెన్నేకొత్త పల్లి, రామగిరి, కనగానపల్లిమండలాలకు తాగునీటి వసతి కల్పించేందుకు 32 కోట్ల రూపాయలు కేటాయిస్తూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. ఈ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసేలా చూడాలన్నారు. తోపుదుర్తి, దేవరకొండ రిజర్వాయర్ల నిర్మాణానికి వెంటనే టెండర్లు పిలిచేలా చూడాలన్నారు. ఇందుకు సంబంధించి భూ సేకరణ పనులు చేపట్టాలి. అనంతపురం రూరల్ మండలంలో దాదాపు 3600 మందికి ఇంటి పట్టాలు ఇవ్వాల్సి ఉంది. రెవెన్యూ అధి కారులు చాలా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఇళ్ల నిర్మాణాల మంజూరుకు ప్రభుత్వానికి నివేదించాం వెంటనే అనుమతులు వచ్చేలా చూడాలి. 2018లో ఈఏపి నిధులతో రోడ్ల నిర్మాణాలు చేపట్టేందుకు కాంట్రాక్ట్ తీసుకున్న సంస్థ సరిగా పనులు చేయడం లేదు. వెంటనే సదరు సంస్థను రద్దు చేసి ఇతరులకు ఈ పనులు అప్పగించాలి. పిఏబిఆర్ కుడికాలువను అక్టోబర్‌లోనే నీటిని విడుదల చేయించేలా చూడాలి.

**డ్రిప్, స్ప్రింక్లర్ల పంపిణీ :**

రాప్తాడు నియోజకవర్గంలోని రాప్తాడు, అనంతపురం రూరల్, ఆత్మకూరు మండలాలు సంబంధించిన 129 మంది రైతులకు కోటి 38 లక్షల రూపాయల విలువ చేసే డ్రిప్, స్ప్రింక్లర్ల జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, మండల నాయకులు పాల్గొన్నారు.

# సాగునీటి కంటే తాగునీటికి ప్రాధాన్యతనిద్దాం

- ❖ రైతు సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పాలన
- ❖ తొలి నుంచి పవన్ టీడీపీ వెంటనే
- ❖ ఎన్ని జెండాలు కలిసి వచ్చినా విజయం వైసీపీదే.. !
- ❖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి




నీటి కాలువ మ్యాప్‌ను పరిశీలిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**అనంతపురం సిటీ , సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

జిల్లాలో నెలకొన వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో సాగునీటి కంటే తాగునీటికే తొలి ప్రాధాన్యత ఇద్దామని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సూచించారు. జడ్పి ప్రాంగణంలోని డిసిఆర్‌సి భవనంలో గురువారం జిల్లా తాగునీటి, వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉషాశ్రీ చరణ్, ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, కాపు రామచంద్రారెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, వై.వెంకటరామిరెడ్డి, తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, జిల్లా కలెక్టర్ గౌతమి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎంపిలు తలారిరంగయ్య, గోరంట్ల మాధవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. హెచ్ఎల్‌సి, హెచ్ఎన్ఎస్ఎఫ్ కాలువల పరిధిలో దామాష ప్రకారం కేటాయించిన నీటిలో తాగునీటి అవసరాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. హెచ్ఎల్‌సి పరిధిలో కేటాయించిన 26.828 టీఎంసీలలో 10 టీఎంసీల నీటిని సాగునీటి అవసరాలకు కేటాయించి మిగిలిన 16.828 టీఎంసీల నీటిని ఆరుతడి ఆయకట్టుకు సరఫరా చేసేలా చూడాలన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ పరిధిలో కేటాయించిన 40 టీఎంసీలలో నాలుగు టీఎంసీల నీటిని పట్టణ, గ్రామీణ ప్రాంతాల తాగునీటి అవసరాలకు ఉపయోగించి మిగిలిన నీటిని ఆయకట్టుకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆరుతడి పంటలను ప్రోత్సహించి నీటిని పొందుపుగా వాడుకోవాలని సూచించారు. తాగునీటి అవసరాలకు కేటాయించిన నీటిని నిల్వ చేసుకున్న తర్వాతనే తాగునీటి అవసరాలకు నీటిని ఉపయోగించుకోవాలని సూచించారు. కాలువలకు నీటి కేటాయింపులను నిర్దేశించిన తేదీలకు అనుగుణంగా విడుదల చేయాలని అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ నీటి చౌరాన్ని, అనధికార నీటి వాడకాన్ని అరికట్టాలని ఆదేశించారు. ప్రస్తుతం సాగుచేసిన పంటలను కాపాడుకునే ఏర్పాటు చేయాలని, పూర్తిస్థాయిలో 9 గంటల విద్యుత్ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. రైతులసంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వివరించారు. ప్రజా సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా మన్ననలు చూరగొంటుండటంతో ప్రతిపక్ష పార్టీలు ఓటమి భయంతో అన్ని జెండాలు ఒక్కటయ్యేలా చూస్తున్నాయన్నారు. ఎన్ని జెండాలు కలిసినా మా జెండా ఒక్కటేనని, గతంలో అన్ని జెండాలను ఎదుర్కొని పోరాడి గెలిచామని గుర్తు చేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ టిడిపితో పొత్తులు పెట్టుకుంటున్నట్లు ప్రకటించడంపై మంత్రి మాట్లాడుతూ.. పవన్ కళ్యాన్ తొలి నుంచి టిడిపి వెంటనే ఉన్నాడని పేర్కొన్నారు. బిజెపి వారు జనసేన పొత్తుపై సరిగా స్పందించలేదేమో ఇప్పుడు టీడీపీతో జనసేన పొత్తు ఉంటుందని పవన్ కళ్యాణ్ ప్రకటించుకుంటున్నారని పేర్కొన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో ఆధారాలు ఉన్నాయి కాబట్టి పోలీసులు చంద్రబాబునాయుడుని అరెస్టు చేశారని స్పష్టం చేశారు. గతంలో ఏనాడూ సచివాలయంకి రాని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై అక్రమ కేసులు బనాయించారని పేర్కొన్నారు. చంద్రబాబునాయుడుని అరెస్టు చేస్తే సామాన్య ప్రజలతోపాటు టిడిపి నేతలు కూడా పట్టించు కోవడం లేదని ఇదే అంశాన్ని అచ్చెన్నాయుడు టిడిపి నేతలతో వాపోయిన అంశాన్ని గుర్తు చేశారు. అయితే వీటిని కప్పి పుచ్చుకునేందుకు రాష్ట్రంలో చంద్రబాబు అరెస్టు తర్వాత ఆందోళనలు ఎక్కువ అయ్యాయని ప్రచారంచేసుకునేందుకు తన కాన్వాయ్‌ని టీడీపీ నేతలు అడ్డుకున్నారని టీడీపీ అనుకూల మిడియాలో ప్రచారం చేసుకోవడం దిగజారుడు తనం అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని రైతాంగ సమస్యలు వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన ఆవస్యకత, వర్షాభావ పరిస్థితుల్లో రైతులను ఆదుకోవాల్సిన చర్యలపై జిల్లా ప్రజా ప్రతినిధులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వ్యవసాయ రంగంపై సుదీర్ఘంగా చర్చించారు. సమావేశంలో ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత, రాష్ట్ర నాటక అకాడమి చైర్మన్ ప్రమీళ, ఆర్టిసి రీజనల్ చైర్మన్ మంజుళ, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్‌తోపాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన జిల్లా ప్రజా ప్రతినిధులు

# వైసీపీ గెలుపు జగన్ ముఖ్యమంత్రి కావటమే లక్ష్యం

**- పామిడి వీర, లిఖితకు సూచించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి**



మంత్రి పెద్దిరెడ్డికి పుష్పగుచ్ఛాన్ని అందిస్తున్న పామిడి వీర, లిఖిత

**పామిడి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

వైసీపీ గెలుపు జగన్మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావటమే అందరి లక్ష్యం కావాలని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఏడిసిసి బ్యాంకు చైర్మెన్ లిఖిత, ఆపార్టీ జిల్లా నేత, ఏడిసిసి బ్యాంకు మాజీ చైర్మెన్ పామిడి వీరాంజనేయలుకు సూచించారు. జిల్లా పర్యటనలో బాగంగా అనంతపురంకు విచ్చేసిన జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని గురువారం ఏడిసిసి బ్యాంకు చైర్మెన్ లిఖిత, ఆపార్టీ జిల్లా నేత, ఏడిసిసి బ్యాంకు మాజీ చైర్మెన్ పామిడి వీరాంజనేయలు కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి ఆయనతో పలు అంశాలపై చర్చించారు. జిల్లా పార్టీ వ్యవహారాలు, ప్రత్యేకించి గుంతకల్లు నియోజవర్గ పార్టీలో జరుగుతున్న పరిణామాలు, ఏడిసిసి బ్యాంకు పురోగాభివృద్దిని వారు మంత్రి పెద్దిరెడ్డి వివరించారు. వైఎస్ఆర్ కుటుంబానికి విధేయులుగా జగన్మోహన్‌రెడ్డికి సన్నిహితంగా ఉంటున్న మా కుటుంబానికి ( నాకు నా తరువాత నా కుమార్తెకు ఏడిసిసిబి చైర్మెన్ పదవిని కట్టబెట్టి పార్టీ పరంగా పదవులు కల్పించారు) వారు అండగా నిలిచి సముచిత స్థానాన్ని కల్పించారని అందుకు మేము జీవితాంతం రుణపడి ఉంటామంటూ అందరినీ సమన్వయం చేసుకుని జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేయటానికి అహర్నిశలు శ్రమిస్తామని పామిడి వీర, లిఖిత మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి తెలియజేశారు. జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో ఇదివరకు ఎన్నడూ జరగని విధంగా ఆ ంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా దూసుకెళ్తుందని తెలిపారు. రాబోవు ఎన్నికల్లో ఎన్నిపార్టీలు కలిసొచ్చిన వైసీపీ విజయాన్ని ఆపలేవని జగన్మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావటం తధ్యం అన్నారు. నాయకులు, శ్రేణులంతా కలిసికట్టుగా ముందుకెళ్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, సాధిస్తున్న ప్రగతిని ప్రజలకు వివరించాలని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు.

# సంకెళ్ల (సైకో) రాజ్యం పోవాలి.. సైకిల్ రాజ్యం రావాలి

**- వైఎస్ఆర్ పార్టీ యంగ్ సైకో రెడ్డి పార్టీ - బ్రిటీష్ పాలన మళ్లీ మొదలైంది.. మీరే కాపాడాలి**

**- మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన టిడిపి సీనియర్ నేత పిజెఆర్**



నిరసన తెలియజేస్తున్న పిజెఆర్ తదితరులు



మాట్లాడుతున్న పెరుమాళ్ల జీవానందరెడ్డి

**అనంతపురం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త బ్యూరో**

సంకెళ్ల (సైకో)రాజ్యం పోవాలి-సైకిల్ రాజ్యం రావాలని ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం బ్రిటీస్ పాలన మళ్లీ మొదలైంది మీరే కాపాడాలని గుత్తి పట్టణంలో గాంధీ సర్కిల్‌లో గురువారం మహాత్మా గాంధీ విగ్రహానికి గుంతకల్లు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పిజెఆర్ ట్రస్టు అధినేత పెరుమాళ్ల జీవానందరెడ్డ వినతిపత్రం అందజేశారు. ఆయనతోపాటు టిడిపి నాయకులు కార్యకర్తలకు కళ్లకు గంతలు కట్టి, నోటికి నల్లటి రిబ్బన్లు కట్టుకుని గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం బ్రిటీష్ పరిపాలన పోవాలి మన స్వతంత్ర పరిపాలన రావాలని నినాదాలు చేశ్వారు. అనంతరం జీవానందరెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మనం ఈ రోజు చూస్తున్నాం ఆంధ్రప్రదేశ్‌లో గత నాలుగున్నర సంవత్సరాల నుంచి జరుగుతున్న పరనిపాలన అనేది భారత రాజా ్యంగం పద్దతిగా ఏర్పాటు చేసినటువంటి ఈ ప్రభుత్వం ఈ రోజు భారత రాజ్యాంగాన్ని పక్కనపెట్టి తన సొంత రాజారెడ్డి రాజ్యాంగాన్ని జగన్‌రెడ్డి ఏర్పాటు చేసుకుని నాలుగున్నర సంవత్సరాలుగా ఏర్పాటు చేసిన పరిశ్రమలన్నీ ప్రారదోలుతూ నిల్వ ఉన్న సహజ వనరులను ఇసుకను అక్రమంగా తరలిస్తూ కోట్లు దోచుకుటూ కల్తీ మద్యాన్ని తన సొంత పరిశ్రమల ద్వారా ప్రజలకు విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని పక్కన పెట్టిన రాష్ట్ర అభివృద్ధిని మరిచి జగన్‌రెడ్డి పరిపాలన చేస్తున్నారన్నారు. నారా చంద్రబాబునాయుడు మన రాష్ట్రం కోసం ఎంత కష్టపడ్డారో మనం చూస్తున్నామన్నారు. తెలంగాణా రాష్ట్రాన్ని ఎంత అభివృద్ధి చేశ్వారనేది ప్రతి ఒక్కరికి తెలుసన్నారు. అభివృద్ధి ప్రదాత అయినటువంటి నారా చంద్రబాబునాయుడు అక్రమంగా అరెస్టు చేశారన్నారు. రాజ్యాంగ బద్దంగా పరిపాలన చేస్తుటే 14 సంవత్సరాలు సీఎంగా ఉండి మచ్చలేని నారాచంద్రబాబునాయుడుని చూసి ఓర్వలేక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి 16 బనెలలు జైల్లో ఉన్నారని అందరూ నాలుగేజైళ్లో ఉండాలని సొంత రాజ్యాంగాన్ని ఉపయోగించి అక్రమంగా అన్యాయంగా బాబుని అరెస్టు చేశారన్నారు. భారతదేశంలో ఆంధ్రప్రదేశ్‌లో స్వాతంత్ర్యం పూర్తిగా మటించకపోయి అంబేద్కర్ రచించిన రాజా ంయగం అమలు కాక ఆర్థిక నేరాలు మోపిన జగన్‌మోహన్‌రెడ్డి కనుసన్నల్లో పూర్తిగా బంది అయిపోయిందన్నారు. ప్రభుత్వ వ్యవస్థలను తన సొంత కక్షలకు ప్రతీకారాలకు ఉపయోగించి ప్రజలను ప్రజాశ్రేయస్సు రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా గాలికి వదిలేసి సీఎం జగన్ సైకో విధానాన్ని నిరూపిస్తూ ప్రజల పక్షాన గొంతు విప్పే నాయకుల మీద అక్రమ కేసులని భోజనం దౌర్జన్యాలను ప్రేరేపిస్తూ రాష్ట్ర ప్రజలను పూర్తిగా భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. కావున కీర్తి శేషులు మహాత్మాగాంధీ ఏ లోకంలో ఉన్నా మరొక సారి మాకోసం ఈ రౌడీ రాజ్యాఅన్ని ప్రారదోలాలని ప్రతి పౌరుడిలోనూ మీరు రావాలని మా రాష్ట్రాన్ని కాపడాలని వేడుకుంటున్నాం అన్నారు. (వైఎస్ఆర్‌సిపి) యంగ్ సైకో రెడ్డి, ఆయన అనుచరులు మెడికల్ ఫిట్ అని ఆసుపత్రుల్లో చూపించుకోవాలన్నారు. భవిష్యత్తులో మీ కర్మలకు మీరు అనుభవించక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పిజెఆర్ ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్య రక్షణకు

# సీఎం జగన్ అత్యధిక ప్రాధాన్యత

**- ప్రభుత్వ వైద్య సేవలపై విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లండి**

**- అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి**



లబ్దిదారులకు పెన్షన్లను అందిస్తున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త**

రాష్ట్రంలో ప్రజా ఆరోగ్య రక్షణకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటి సర్వేపై గురువారం నారాయణపురం పంచాయితీ పరిధిలోని సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. అందులో భాగంగా ఈ నెల 15 నుంచి 30 వరకు గ్రామ/వార్డు సచివాలయాల పరిధిలో వాలెంటీర్లు ప్రతి ఇంటికీ వెళ్లి సర్వే చేసి వైద్య సేవలు అవసరమైన వారిని గుర్తించాలన్నారు. వీటి ఆధారంగా అక్టోబర్ 1 నుంచి 30 వరకు అన్ని సచివాలయాల పరిధిలో మెడికల్ క్యాంపులు నిర్వహించి 14 రకాల వైద్య సేవలు, 105 రకాల మందులను ఉచితంగా అందిస్తారని, అవసరమైతే ఆరోగ్య శ్రీ ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందిస్తారని, ఈ అంశాలను ఎవరూ నిర్లక్ష్యం చేయకుండా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. ఇదే సందర్భంలో గతంలో ఎన్నడూలేని విధంగా నారాయణపురం పంచాయితీలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. గతంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయని ఈ మేరకు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పంచాయితీ పరిధిలో నూతనంగా మంజూరైన 91 మందికి పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, ఎంపిటిసిలు నాగేంద్ర, స్మృతి, మహబూబ్‌జాన్, వైసీపీ నేతలు బి.మధన్‌మోహన్‌రెడ్డి, హాసీవలి, సత్యన్న, బషీర్, రామకృష్ణరెడ్డి, సుబ్బారెడ్డి, పుల్లారెడ్డి, జయప్రకాష్‌రెడ్డితోపాటు పంచాయితీ కార్యదర్శి అశోక్, సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు పాల్గొన్నారు.

03ATP14_03ATP14.qxd 14-09-2023 PM 10:54 Page 1



# మాజీ సీఎం చంద్రబాబు అరెస్టులో బిజెపి పథకం ఉంది..

## - ఇండియా కూటమిలో చేరాలని చంద్రబాబుకు హితవు - సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్.



మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్

అనంతపురం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అరెస్టులో బిజెపి హస్తముందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీస్ ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డిలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జాఫర్, ఇతర నాయకులతో కలసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా జగదీష్ మాట్లాడుతూ.. 40 ఏళ్ల రాజకీయ చరిత్ర కలిగిన టిడిపి అధినేత, ఎపి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 74 ఏళ్ల వయస్సులో ఆయన పెళ్లి రోజే అక్రమ కేసులో నిర్దాక్షిణ్యంగా అరెస్టు చేస్తే అటు ప్రధాని నరేంద్రమోదీ, ఇటు హోం మంత్రి అమిద్‌షా, ఇతర కేంద్ర మంత్రులు ఏఒక్కరు ఒక్క మాట కూడా మాట్లాడలేదని విమర్శించారు. దీతో చంద్రబాబు అరెస్టు వెనుక నరేంద్ర మోదీ, అమిద్‌షాల హస్తమున్నట్లు ప్రజల్లో విపరీతంగా చర్చ జరుగుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని భయపెట్టి ఢిల్లీలో ఉన్న ఆ పార్టీ ఎంపీలను ఉపయోగించుకుంటున్నారని, ఆదాయ వనరుగా ఉన్న పోర్టులు, గనులు ఇతరాత్ర ప్రభుత్వ సంస్థలు కార్పోరేట్ కంపెనీలకు ధారాదత్తం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మరోవైపు జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను ఎన్డీయేలోనే ఉంచుకుని స్నేహంకొనసాస్తున్నారని ఇంకోవైపు రామచంద్ర యాదవ్‌ను ఓ పార్టీ గా సృష్టంచడమే కాకుండా వై ప్లస్ క్యాటగిరి భద్రత కల్పించి ఆయనతో మరో కాపురం పెట్టారని బిజెపిపై వ్యంగ్యా స్త్రాలు సంధించారు. ఇది చాలాదన్నట్లుగా టిడిపి జాతీ య అధ్యక్షుడు నారా చంద్ర బాబును సైతం తమ ఆధీ నంలో ఉంచుకోవాలనే ఎత్తుగడ తో ఆయనను జైలుకు పంపించడంలో బిజెపి నాయకులు ఉన్నారన్నారు. బి జెపి కుటిల రాజకీయాలు చేస్తోందని వీటన్నింటిని ఎదుర్కొనేందుకు ఇండి యా కూటమి ఏర్పడిందని చెప్పారు. ఇప్పటికైనా బిజెపికి వ్యతిరేకంగా 29 పార్టీలు ఇండియా కూటమిలో సమాయత్తమయ్యాయని పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా బిజెపి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని టిడిపి అధినేత చం ద్రబాబునాయుడు సైతం ఇండియా కూటమిలో చేరాలని కోరారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, కార్యవర్గ సభ్యులు లిం గమయ్య, ఎపి గిరిజన సమాఖ్య రాష్ట్ర నాయకులు రామాంజి నేయులు, నాగప్ప పాల్గొన్నారు.

# సైకో పాలనలో రాష్ట్రంలో రక్షణ కరువైంది

## - రెండో రోజు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న అర్బన్ టిడిపి శ్రేణులు



నిరసన తెలియజేస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

సైకో జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రంలో ప్రజలకు రక్షణ కరువైందని అనంతపురం అర్బన్ టిడిపి శ్రేణులు పేర్కొన్నాయి. గురువారం కలెక్టరేట్ ఎదురుగా బాబుకి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం రిలే దీక్షలు రెండవ రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా అర్బన్ టిడిపి నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం దిగిపోయేంతవరకు, మా నాయకుడిపై అక్రమ కేసులు ఎత్తివేసేంత వరకు నిరసనలు కొనసాగిస్తామన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలను అనచడమే లక్ష్యంగా అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. అధికార దాహంతో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసి, పాలన సాగిస్తున్న ఈ ప్రభుత్వానికి సమయం దగ్గర పడిందన్నారు. వచ్చే ఎన్నికలలో బుద్ధిచ ఎప్పడానికి రాష్ట్ర ప్రజల సిద్దంగా ఉన్నారని, 74 ఏళ్ల వయసుగల మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేఉసులు బనాయించి, ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. మా ప్రభుత్వం రాగానే ఏ ఒక్కరిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని పేర్కొన్నారు. రుద్రం పేట క్లస్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దీక్షలలో క్లస్టర్ ఇన్‌చార్జ్ గోపాల్‌గౌడ్, ఎస్ ఎం బాషా, బోయపాటి బాలప్ప,మారుతినాయుడు, పరశు రాం, వడ్డే మురళీ, గంగవరం అంజి, ఈడిగ సుజాత, జూటూరు వెంకటేష్, రఘురాం, గుత్తా వెంక టేష్, కేశవయ్య, నాగభూషణ, ఓబులేసు, సుబ్బయ్య పాల్గొన్నారు.

**పలువురి సంఘీభావం :** బాబుకి తోడుగా ఒక నియంతపై పోరాటానికి మేము సైతం అని పలువురు అర్బన్ టిడిపి శ్రేణులు సంఘీ భావం ప్రకటించారు. సీనియర్ నాయకులు గడ్డం సుబ్రహ్మణ్యం, గౌస్, మాజీ డిప్యూటీ మేయర్ గంపప్న, తలారి ఆదినారాయణ, గాజుల ఆదెన్న, డిష్ నాగరాజు, సరిపూటి రమణ, నటేష్‌చౌదరి, సుధాకర్‌యాదవ్, నారాయ ణస్వామి యాదవ్, రాజారావు, బొమ్మినేని శివ, పరంధామ, గొల్ల సుధాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అన్నివర్గాల సంక్షేమం జగనన్నతోనే సాధ్యం

## - లబ్ధిదారులకు జగనన్న పెన్షన్ కానుక పంపిణీ



లబ్ధిదారునికి పెన్షన్ అందజేస్తున్న వైసీపీ నాయకులు

పామిడి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

రాష్ట్రాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితోనే అన్నివర్గాల సంక్షేమం సాధ్యం అవుతుందని ఎద్దులపల్లి సర్పంచ్ వెంకటరమణమ్మ, వైసీపీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచు చుక్కలూరు రామకృష్ణారెడ్డి, రూరల్ సచివాలయ కన్వీనర్ ఎన్నార్రై కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరదిలోని ఎద్దులపల్లి గ్రామపంచాయతీలో వైఎస్ఆర్ పెన్షన్ కానుక పథకం కింద నూతనంగా మంజూరైన వృద్దాప్య, వికలాంగ, వైదవ్య పెన్షన్‌లను గురువారం సచివాలయ ఉద్యోగులతో కలిసి వారు లబ్దిదారులకు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు వైఎస్ఆర్ పెన్షన్ కానుక పథకం ఓ వరం అని తెలిపారు. నిరుపేదలను ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతో అనేక పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వయసు మీదపడి ఏలాంటి పని చేయలేని వారికి ఆసరగా నిలువాలన్న నిలువటానికి వైఎస్ఆర్ పెన్షన్ కానుక పథకాన్ని ప్రవేశపెట్టడటం జరిగిందన్నారు. గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు నూతన పెన్షన్‌ను లబ్దిదారులకు పంపిణీ చేయటం జరిగిందని వెల్లడించారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు వీరాంజనయులు, తిప్పారెడ్డి, ప్రతాఫ్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, వేణుగో పాల్‌రెడ్డి, తిరుమలప్ప, ప్రసాద్, శంకర్, రాముడు, వెంకటేష్, సచివాలయ ఉద్యోగులు, గృహసారధులు, వార్డు వాలంటరీలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టు అప్రజాస్వామికం

## - టిడిపి నియోజకవర్గ పరిశీలకులు ముక్తియార్ అహ్మద్



మాట్లాడుతున్న నియోజకవర్గ పరిశీలకులు ముక్తియార్ అహ్మద్



నిరసన దీక్షలో మాట్లాడుతున్న ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు

శింగనమల, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అరెస్టు అప్రజాస్వా మికమని, నియోజకవర్గ పరిశీలకులు ముక్తియార్ అహ్మద్ పేర్కొన్నారు. చంద్రబాబుకు తోడుగా నిర్వహిస్తున్న నిరసన దీక్షలో రెండవ రోజు నియోజకవర్గ కేంద్రంలో నార్పల మండలం నుంచి ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు ఆధ్వర్య ంలో పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్య కర్తలు తరలి వచ్చారు. ఈ సందర్బంగాముక్తియార్ అహ్మద్ మాట్లాడుతూ.. ఈ దేశానికి ఒక ప్రధాన మంత్రిని, ఒక రాష్ట్రపతిని, ఒక స్పీకర్‌ను ఇచ్చిన ఘనత నారా చంద్ర బాబు నాయుడుకి దక్కుతుందని, నేడు దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్‌వైపు చూస్తోందని, చంద్రబాబును అరెస్టు చేయడాన్ని ప్రతి ఒక్కరూ విమర్శిస్తున్నారని, ఐటి రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన వ్యక్తి నారా చంద్ర బాబు నాయుడు అన్నారు.

**ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు :**

నిరసన దీక్షలో ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు మాట్లాడుతూ..టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు 40 ఏళ్లరాజకీయ జీవితంలో ఒక్క చిన్న మరక కూడా లేకుండా ఉన్నాడని 2,13,000 మందికి స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా శిక్షణ ఇచ్చారని, 70వేల మంది అందులో ఉద్యోగాలు చేస్తున్నారని, రాష్టంలో ఆటవిక పాలన సాగుతోందని, త్వరలోనే వైకాపాకు ప్రజలు తగిన బుద్ది చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి పర్వ తనేని శ్రీధర్‌చౌదరి, టిడిపిరాష్ట్ర నాయకులు గంగి నాగరాజు, తెలుగు యు వత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, టిడిపి అనంతపు రం పార్లమెంట్ అధికార ప్రతి నిధి దేగల కృష్ణమూర్తి, రైతు సంఘం నాయ కులు వెంకటేశ్వర్‌నాయుడు, ఆలం వెంకట నరసనాయుడు, అబ్దుల్ జీలాన్, సి.వెంకటేష్, మాసుల్ చంద్రమోహన్, కుళ్లాయప్ప, గంగాధర్, బండి వెంకట నారాయణ, ఎం.ఆది నారాయణ, కోయగూర పెద్దన్న, నరేంద్ర యాదవ్, సురేష్, నాగముని, చిరంజీవి, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఈ నెల 18 ఛలో ఢిల్లీ - ఎంఈఎఫ్ నేతలు



పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లోప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మ ఆదిగ నాయకత్వంలో ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము. ఈ నెల 18, 19 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించిన మాదిగ ఉద్యోగులు, మేధావుల ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మహాధర్నా చేపడుతున్నాము. అందుకు సంబంధించిన కరపత్రాలను ఈ రోజు మాదిగ ఉద్యోగుల సమాఖ్య అనంతపురం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ భవన్‌లో విడుదల చేయడం జరిగింది. అందువల్ల జిల్లాలోని మాదిగ ఉద్యోగులు మేధ్యావులు ఈ నెల 18, 19, తారీఖుల్లో ఢిల్లీలో జరుగుతున్న మహాధర్నా కార్యరకమానికి తప్పకుండా హాజరు కావాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్లప్ప గారి గంగాధర్, జాతీయ కార్యవర్గ సభ్యుడు సాకే అమర్‌నాథ్, జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు నాగేంద్ర, జిల్లా కోశాధికారి దేవర పుల్లన్న, నగర అధ్యక్షుడు మీసాల నాగభూషణ, నగర ప్రధాన కార్యద ర్శి నారాయణస్వామి, నగర ఉపాధ్యక్షుడు రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాశాఖ అధ్యక్షతన డిసిఇబి బోర్డు సమావేశం



బోర్డు సమావేశంలో మాట్లాడుతున్న డిఇఓ తదితరులు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

జిల్లా విద్యాశాఖ అధికారి అధ్యక్షతన డిసిఇబి బోర్డు సమావేశం గురువారం స్థానిక ఉపాధ్యాయ భవన్‌లో నిర్వహించడమైంది. అందున ముఖ్యమైన అంశాలు అనంతపురం జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల ప్రధా నోపాధ్యాయులు డిసిఇబి వెబ్‌సైట్ లోపిల్లల వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలి. ఇందుకు సంబం ధించిన వెబ్‌సైట్ వివరాలు త్వరలో తెలియజేయ బడుతాయి. అదే విధంగా అన్ని పరీక్షలు, ప్రభుత్వ నిబంధనల మేరకు పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని అదే విధంగా స్కెర్ట్ వారి నిర్దేశాల ప్రకారం పాటశాలలో విద్యార్థులలో నైపుణ్యాలకు పెంపుదు నిర్దేశించిన కార్యక్రమాలు ఎప్పటి కప్పుడు నిర్వహించబడాలని తీర్మాణం చేశారు. ఎఫ్ఎ2 పరీక్షలు అక్టోబర్ 3 నుంచి 6 వరకు నిర్వహించేందుకు విద్యా ర్థులను సన్నద్దం చేయాలని సూచించారు. బోర్డు సమావేశానికి డిసిఇబి చైర్మన్ వి.నాగరాజు, పరీక్షల పర్యవేక్షణాధికారి హెచ్.గోవింద్‌నాయక్, డివైఈ ఓలు పద్మప్రియ, శంకర ప్రసాద్, డిసిఇబి సెక్రెటరీ కె.పురుషోత్తంబాబు, బోర్డు సభ్యులు హాజరయ్యారు.

## నూతన పెన్షన్ పంపిణీ చేసిన సర్పంచ్



పెన్షన్ అందజేస్తున్న సర్పంచ్

కూడేరు,సెప్టెంబర్14 ప్రభాతవార్త

స్థానిక మండల పరిధిలోని మద్దలాపురం గ్రామంలో వైఎస్ఆర్ నూతన పెన్షన్లకు ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి కృషితో 10 నూతన పెన్షన్‌లను సర్పంచ్ దనుంజయ చేతల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్, వైఎస్ ఎంపిపీ సుబ్బమ్మ, నూతన పెన్షన్ లబ్దిదారులు, వైసిపీ నాయకులు, వాలంటీర్లు పాల్గొని, నూతన పింఛన్లను పంపిణీ చేశారు.

# జిల్లా సైన్స్ కార్యక్రమాలు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

నేషనల్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ మ్యూజియం, విశ్వేశ్వరయ్య ఇండస్ట్రీయల్ అండ్ టెక్నాలజికల్ మ్యూజియం,బెంగుళూరు వారు జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న నేషనల్ సైన్స్ సెమినార్-2023ను ఈ నెల 20న నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో పాల్గొనుటకు 8, 9, 10 తరగతుల విద్యార్థులు అర్హులని, ఇందులో అన్ని పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చని అందులో పేర్కొన్నారు.

# పివికెకెలో ప్రాంగణ నియామకాలు

అనంతపురం, సెప్టెంబరు 14, ప్రభాతవార్త ప్రతినిధి

అనంతపురం పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం అలోహ టెక్నాలజీస్ ప్రై.లి. వారి ఆధ్వర్యంలో ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ కళాశాల ప్రిన్సిపాల్ బండి రమేష్‌బాబు మాట్లాడుతూ ఈ ప్రాంగ నియామకాల్లో బ్యాక్ లాగ్స్ ఏవీ లేకుండా బీటెక్‌లో 60 శాతం పైగా మార్కులతో 2022, 2023, 2024 సంవత్సరాల్లో ఉత్తీర్ణ సాధించిన పివికెకె ఇంజినీరింగ్ విద్యార్థుల కోసం న్విహించామని తెలిపారు. ప్రాంగణ నియామకాల అధికారి డాక్టరు భానుకిరణ్ మాట్లాడుతూ ఇంటర్వ్యూ ప్రక్రియలో భాగంగా ఆన్‌లైన్ పరీక్ష, సాంకేతిక ఇంటర్వ్యూ, హెచ్ఆర్ ఇంటర్వ్యూ నిర్వహిస్తారని అన్నాడు. గురువారం దాదాపు 300 మంది హాజరయ్యారని, వారందరికీ ఆన్‌లైన్ పరీక్ష నిర్వహించామని అన్నారు. 160 మంది మొదటి పరీక్షలో ఉత్తీర్నులయ్యారని, తదుపరి పరీక్షలు మరో రెండు రోజులు జరుగుతాయని, చివరగా ఎంపికైన విద్యార్థులను సాఫ్ట్‌వేర్ డెవలపర్‌గా నియమిస్తారని అన్నారు. వార్షికాదాయం 3.5 నుంచి 5 లక్షలు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ డాక్టరు పల్లె కిషోర్, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేస్తాం

### రుద్రంపేట గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్.



పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్.తదితరులు

అనంతపురం రూరల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రుద్రంపేట గ్రామ పంచాయితీలో డ్రైనేజీ కాలువలు లేక ప్రజలు వర్ష కాలంలో తీవ్ర ఇబ్బందులు పడుతుండంతో ఈ విషయం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి దృష్టికి పోవడంతో ఆయన వెంటనే రుద్రంపేటలో డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులు చేపట్టి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్‌కు ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆదేశించడంతో ఆయన ఆదేశాల మేరకు రుద్రం పేటలోని రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీకాలువలు ఏర్పాటు చేయడం జరుగు తుందని సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మహబూబ్ బీ సాధిక్,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 97 ద్వారా గుర్తింపు ఇచ్చినందుకు సంబరాలు







కేక్, ఏర్పాటు చేసి సంబరాలు చేసుకుంటున్న దృశ్యం

అనంతపురం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

అనంతపురం డిపో గేటు వద్ద జరిగిన ఏపిపిటిడి ఎంప్లాయిస్ యూనియన్ గుర్తింపు జీవో ఎంఎస్ 97 ద్వారా అసోషియేషన్‌గా గుర్తింపు ఇచ్చినందుకు బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసుకుని మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఏపి జెఏసి అమరావతి జిల్లా అధ్యక్షులు ఆర్.దివాకర్‌రావు, ప్రభుత్వ నాలుగవ తరగతి ఉద్యోగ సంఘం రా ష్ట్ర నాయకులు టి.చెన్నప్ప, కోఆపరేటివ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ డి.మల్లరాయుడుతోపాటుగా ఏపిపిటిడి ఎంప్లాయిస్ యూనియన్ రీజనల్ అధ్యక్ష కార్యదర్శిలు డిపో అధ్యక్ష కార్యదర్శిలు గ్యారేజ్ అధ్యక్ష కార్యదర్శిళతోపాటు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి దివాకర్ రావు మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఆర్టిసిలో ఉద్యోగుల సమస్యల పట్ల ఐక్యతగా ఏపి పిటిడి ఎంప్లాయిస్ యూనియన్‌తో కలిసి పోరాడుతామని తెలిపారు.

## ఫ్యామిలీ ఫీజీషియన్ కార్యక్రమాన్ని తనిఖీ చేసిన ప్రోగ్రాం ఆఫీసర్



విద్యార్థులకు ఐరన్ మాత్రర్లు పంపిణీ చేస్తున్న వైద్యసిబ్బంది

బుక్కరాయసముద్రం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని 4వ సచివాలయంలో గురువారం ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని జిల్లా రాష్ట్రీయ బాల స్వాస్థ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నారాయణస్వామి ఆకస్మికంగా తనిఖీచేశారు.జీరో టు 19 సంవత్సరాల వయసు పిల్లలకు అందిస్తున్న వైద్యసేవల పై ఆరా తీయడం జరిగింది.అనంతరం గాంధీ నగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వేసే ఐరన్ టాబ్లెట్, గతనెలలో డి వార్మింగ్ టాబ్లెట్ల్ అందిస్తురా లేదాని వైద్యసిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.అనీమియా ఉన్నవారిని గుర్తించి వెంటనే యాఫ్‌లో అప్లోడ్ చేయాలన్నారు.విద్యార్థులకు ఐరన్ మాత్రర్లు పంపిణీచేయడం జరిగింది. విద్యార్థులకు హ్యాండ్ వాష్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైద్యాదికారి తహీరు నిస్సా ఇన్‌చార్జి ప్రదానోపాధ్యాయులు నీరజ,మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ జయంతి, సచివాలయ మహిళా ఆరోగ్య కార్యకర్త అంజినమ్మ, ఉపాధ్యాయులు అంజలి దేవి,ఆశా కార్యకర్త ప్రసన్న, ముత్యాలమ్మ తదితిరులు పాల్గొన్నారు.

## హరి సర్వోత్తమరావు 140వ జయంతి వేడుకలు



జయంతి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

జిల్లా కేంద్ర గ్రంథాలయ అనంతపురంలో ఉదయం 10 గటలకు గాడిచర్ల హరిసర్వోత్తమరావు 140 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సంస్థ అధ్యక్షులు ఎల్ఎం. ఉమామోహన్‌రెడ్డి కార్యదర్శి పి.రమ విచ్చేసి గాడిచార్ల చిత్రప టంకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అధ్యక్షులు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమకారుడు గ్రంథాలయ ఉద్యమకారుడు, ఉద్యమంలో భాగంగా జైలుకు వెళ్లినారన్నారు. మంచి సాహి తీవేత్త, పత్రిక సంపాదకుడు వారు గ్రంథాలయాలకు చేసిన సేవలను గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ఎల్ఎం.మోహన్‌రెడ్డి, ఉప గ్రంథాలయ అధికారి వి.సుబ్బరత్నమ్మ, సిబ్బంది పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన పెన్షన్లు పంపిణీ



నూతన పెన్షన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం



అంగన్‌వాడి కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న దృశ్యం

నార్పల రూరల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో నూతన పెన్ష న్లను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ మార్కెట్ యా ర్డుచైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మం డల సర్పంచు మన్నిల సుప్రియ, జిల్లా పరిషత్ వైస్‌చైర్‌పర్స న్ వేదాంతం నాగరత్నమ్మల చేతుల మీదుగా నూతన పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో ఉపసర్పంచు గవ్వల శ్రీరాములు, గ్రామ పంచాయతీ సెక్రటరీ అశ్వర్థ నాయుడు, ఎంపిటిసి సభ్యులు, వార్డు మెంబర్లు, సచివాల యం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా పరిషత్ వైస్‌చైర్ పర్స న్ వేదాంతం నాగరత్నమ్మ, సర్పంచు మన్నిల సుప్రియ గారబావి కొట్టా లలోని అంగన్‌వాడి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.

## పాఠశాలకు గేటు ఏర్పాటు

వార్త ప్రభావం



గేటు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

నార్పల రూరల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు గేటు ఏర్పాటు చేశారు. గత నెల 12వ తేదీన వార్తలో ప్రచురితమైన "విచ్చలవిడిగా పందులు తిరుగుతున్నా పట్టించుకోని అధికారులు" అన్న శీర్షికకు అధికారులు స్పందిం చారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రహరీగోడతో పాటు గేటు ఏర్పాటు పనులు గురువారం పూర్తయ్యాయి. పాఠశాల ఆవరణలో వున్న మైదానంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో ఎంతో మంది అంతర్జాతీయ స్థాయికి వెళ్లిన ఘనత వున్నందున ఇటువంటి మైదానంలో అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా ప్రహరీ గోడతో పాటు గేటును అధికారులు ఏర్పాటు చేయడం పట్ల గ్రామ స్తులు కృతజ్ఞతలు తెలియచేశారు.

# నూతన పెన్షన్ దారులకు డబ్బులు పంపిణీ



నూతన పెన్షన్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

రాప్తాడు, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ఆదేశాల మేరకు రాప్తాడు మండల పరి ధిలోని మరూరు గ్రామంలోని సచివాలయం-3 కార్యాలయంలో వైఎస్ఆర్ పెన్షన్ కానుక పథకంలో భాగంగా సెప్టెంబర్ నెలలో 34 కొత్తగా మంజూరు అయిన పెన్షన్ కార్డులు, పెన్షన్ డబ్బులను మాచిరెడ్డి చెన్నారెడ్డి చేతుల మీదుగా గురువారం లబ్దిదారులకు పంపిణీ చేశారు. లబ్దిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, కన్వీనర్లు సచివాలయ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలలో ఘనంగా హిందీ దినోత్సవ వేడుకలు



హిందీ దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం



మాట్లాడుతున్న ముఖ్య అతిథులు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

స్థానిక ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలలో హిందీ విభాగం ఆధ్వర్యంలో గురువారం హిందీ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సభలో ముఖ్య అతిథి ఆర్ట్స్ కళాశాల హిందీ లెక్చరర్ ఆశావాది శశాంక మౌళి, ఎస్ఎస్‌బిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రాజు, కళాశాల సెక్రెటరీ నిర్మలమ్మ, పాలకమండలి సభ్యులు, పూర్వపు హిందీ లెక్చరర్ ఎర్రస్వామి, ప్రస్తుత హిందీ అధ్యాపకురాలు రమాదేవి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. వక్తలు ప్రసంగిస్తూ హిందీ భాష సరళమైంది, సుందరమైంది, సమృద్ధమై ందన్నారు. ఈ కార్యక్రమంలో భాష మనకెంతగానో సహాయ పడుతుంది అనేది తెలియజేశారు. హిందీ దినోత్సవం పురస్కరించుకుని జరిపినటువంటి కవితా పఠనం పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. చివరగా ముఖ్య అతిథిని ఘనంగా సత్కరించారు.

## టిడిపి జనసేన పార్టీల పొత్తు రాష్ట్రాభివృద్ధికి బాట



మాట్లాడుతున్న జనసేన పార్టీ నాయకులు

శింగనమల, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీల పొత్తు రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమానికి బాటలు వేస్తుందని, అనంతపురం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శిలు బొమ్మన పురుషోత్తం రెడ్డి, దేవర కొండ జయమ్మ పేర్కొన్నారు. గురువారం వారు పత్రికా సమావేశంలో మాట్లాడు తూ .. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ తీసకున్న నిర్ణయానికి తాము సంపూర్ణంగా మద్దతు తెలుపుతామని, రాష్ట్ర భవిష్యత్తుకు భావి తరాల కోసం మీ పొత్తు నిర్ణయాన్ని ప్రకటించిన పవన్ కళ్యాణ్‌కు పూర్తిమద్దతు ఇస్తున్నామన్నారు. ఇప్పటికైనా వైసీపీ నాయకులు అవాకులు చవాకులు పేలడం మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బిందెల సాయి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి దీక్షకు మద్దతు తెలిపిన కమ్యునిస్టులు



మాట్లాడుతున్న సిపిఐ నాయకులు చెన్నప్ప యాదవ్

శింగనమల, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా మండల కేంద్రంలో ఆ పార్టీ నేతలు చేస్తున్న నిరసన దీక్షకు మద్దతుగా గురువారం సీపీఐ నేతలు నారా యణ స్వామి, చెన్నప్ప యాదవ్, తరిమెల రామా ంజినేయులు, మధు యా దవ్‌లు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. అక్రమ అరెస్టును ఖండిస్తూ ప్రభుత్వ నిరంకుశ పాలనను పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు.

## ఘనంగా హిందీ దివాస్



హిందీ దివాస్‌ను నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త

నగరంలోని హౌసింగ్ బోర్డులో ఉన్న ఏటిపి-8లో హిందీ దివస్‌ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ హిందీ దివస్‌ను ప్రతి సంవత్సరం సెప్టెంబర్14వ తేదిన జరుపుకుంటామిన హిందీ జాతీయ భాషని హిందీని ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలని అనేకమైన విషయాలు తెలియజేశారు. తర్వాత సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో ప్రతిన్సిపాల్ నేత్రావతి డీన్ అరుణ్‌కిరణ్ కోఆర్డినేటర్ తిరుమలేశ్వర్ సి.బ్యాచ్ ఇన్‌చార్జ్ గంగాధర్ ప్రైమరీ ప్రీ ప్రైమరీ దేవి కృప హిందీ టీచర్స్ నాజియా ఇమ్రాన్ శ్రీదేవి సుమీలు పాల్గొన్నారు.

